క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ



సైదులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి, ఎంపీ

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంప హాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వీరబోయిన సైదులు గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌లు శుక్రవారం పరామర్శించారు. మృతుడి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, కొణతం అప్పిరెడ్డి, డపుకు మల్లయ్య పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

తిరుమలగిరి : ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం తిరుమలగిరి మండలం మామిడాల గ్రామంలో ఎన్నికల ప్రచారసభలో పాల్గొంటారని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మామిడాలలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఖోక్యానాయక్ తండా, చింతలకుంట తండాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన జాగంటి మార్కు అనారోగ్యానికి గురికావడంతో వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును శుక్రవారం ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల దశరథరామారావు, ఎస్ఎంసీ ఛైర్మన్ తండు లింగమూర్తిగౌడ్, బి.బాలరాజు, కె.వినయ్‌రెడ్డి, ఎస్. కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : నవంబర్ 7న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర బహిరంగసభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్.సోమయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జానకి రాములు కోరారు. శుక్రవారం రాత్రి తిరుమలగిరిలో బహిరంగసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్.యాదయ్య, నాగార్జున, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



పస్తాలలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ సైదులుగౌడ్

నాగారం : క్రీడలు శారీరక ధృడత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్ఐ ఎర్ర సైదులుగౌడ్ అన్నారు. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని శుక్రవారం పస్తాల గ్రామంలో పస్తాల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ, కోలాట క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని, యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను నిర్వహించడం ద్వారా యువకుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశగాని అంజయ్య, మల్యాల అశోక్, కడారి వీరస్వామి, కడారి వెంకన్న, నామాల మల్లయ్య, పల్సం సైదులు, కట్ల సోమయ్య, కట్ల అంజయ్య, బొమ్మల వెంకన్న, కండె శేఖర్, పాల్వాయి వీరయ్య, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్లు అందజేత

మునగాల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నాలుగు ఉప కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులకు జిల్లా వైద్యారోగ్య శాఖ నుంచి మంజూరైన 22 కిట్లను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రవీందర్, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తిరుమలగిరి : తిరుమలగిరి, వెలిశాల, బండ్లపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ విజయ్‌కృష్ణారెడ్డి, ఏఈఓలు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది సర్వన్, మల్లేష్, రవీందర్, యాకస్వామి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : కోడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఈఓ సత్యం



నూతనకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి



తిరుమలగిరి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

అర్వపల్లి : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర లభిస్తుందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం అన్నారు. శుక్రవారం కోడూరులో ఎన్‌డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశగాని లింగస్వామి, నిమ్మనగోటి శ్రీను, కాసం శ్రీహరి, దేశగాని రాములు, గుండెపురి పాపయ్య, గుండెపురి సంతు, రైతులు పాల్గొన్నారు.

నూతనకల్ : రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నూతనకల్ మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులు తమ పంటలను ఐకేపీ కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను పొందాలని కోరారు. దళారులను నమ్మి తమ పంటలను తక్కువ రేటుకు అమ్ముకోరాదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కర్ణాకర్, రైతులు భూరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఇమ్మారెడ్డి దామోదర్‌రెడ్డి, కొల్లు జనార్దన్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు



ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నూతనకల్ : రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మిర్యాల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మిర్యాల, లింగంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మళ్లీ ప్రజలు ఆశీర్వదించినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపనున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, ఎస్ఏ రజాక్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, సర్పంచ్‌లు కనకటి సునీత, గోరుగంటి ఉషారాంకిషన్‌రావు, పన్నాల మల్లారెడ్డి, గాజుల తిర్మల్‌రావు, బద్దం ప్రశాంత్‌రెడ్డి, జక్కి పరమేష్, మన్నెం రమేష్, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

● సంకినేని వెంకటేశ్వర్‌రావు



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ నిరంతరం పేదల పక్షాన నిలబడే ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సూర్యాపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా శుక్రవారం కేసారం, కుసుమవారిగూడెం, రాయినిగూడెం, టేకుమట్ల, ఎండ్లపల్లి, హనుమతండా, రామారం గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెన్న శిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు వెన్న చంద్రారెడ్డి, జ్యోతుల యుగేందర్, గుడిసే వెంకన్న, శ్రీను, లింగయ్య, గోవిందమ్మ, వెంకన్న, ఎల్లయ్య, శివాజీ, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



చివ్వెంలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి, తదితరులు

చివ్వెంల : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, వైస్ఎంపీపీ జూలకంటి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు

చివ్వెంల : సూర్యాపేట జిల్లా కోర్టు ప్రాంగణంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా న్యాయమూర్తులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్, సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీవాణి, జూనియర్ సివిల్ జడ్జి కె.సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలేబోయిన నర్సయ్య యాదవ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న మహిళా న్యాయమూర్తులు

కల్లుగీత కార్మిక విభాగం కార్యదర్శిగా యాదగిరిగౌడ్

అర్వపల్లి : టీపీసీసీ కల్లుగీత కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బద్దం యాదగిరిగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయనకు ఆ విభాగం రాష్ట్ర ఛైర్మన్ కేశం నాగరాజుగౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి కృషిచేసిన పీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, రాష్ట్ర ప్రచారకమిటీ ఛైర్మన్ మధుయాష్కిగౌడ్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తలే మా బలగం

మోతె : రాష్ట్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలే మా బలగం అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం సర్వారం గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు ఆరె లింగారెడ్డి, సర్వారం సర్పంచ్ ఇందిరపురుషోత్తంరావు, ఎంపీటీసీ మద్ది మధుసూదన్‌రెడ్డి, ఏలూరి వెంకటేశ్వరరావు, మేకల ఉపేంద్ర శ్రీనివాస్, సతీష్‌బాబు, నర్సింహారావు, కండక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిషోర్ హ్యాట్రిక్ విజయం ఖాయం



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మొరిశెట్టి ఉపేందర్



తుంగతుర్తి : గానుగుబండలో మాట్లాడుతున్న గుండగాని రాములు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో ఈసారి కూడా ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెంలో వివిధ పార్టీల నాయకులు నోముల శ్రీను, మెరుగు వీరమల్లు, కోటమర్తి నారాయణతో పాటు కొంతమంది శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, నర్సింగ వెంకన్న, బి.వెంకన్న, పెద్ది శ్రీను, లొడంగి నాగరాజు, కుంభం నాగరాజు, పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తుంగతుర్తి : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి మూడోసారి పార్టీ గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్ అన్నారు. శుక్రవారం గానుగుబండలో ఏర్పాటు చేసిన బూత్‌స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దుర్గయ్య, శ్రీహరి, వీరన్న, కుశలవరెడ్డి, కోదండరాములు, శ్రీను పాల్గొన్నారు.

పేదల సొమ్ము లూటీ చేసిన బీఆర్ఎస్



48వ వార్డులో కాంగ్రెస్‌లో చేరుతున్న వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పేదల సొమ్మును లూటీ చేసిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో శనగాని రాంబాబుగౌడ్, 48వ వార్డులో కౌన్సిలర్ వెలుగు వెంకన్నల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయని అప్పును కేవలం 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో చేశారని, రాష్ట్రాన్ని దివాలా తీయించారని తెలిపారు. పేదలకు ఇళ్లు కట్టించలేదని, విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని విమర్శించారు. రేషన్‌కార్డులు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. యువతకు ఉద్యోగాలు లేక కూలి పనులకు వెళ్తున్నారని తెలిపారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, అన్నివర్గాలను ఆదుకున్నది కేవలం కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. కాంగ్రెస్ సునామీతో మంత్రి జగదీష్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, గడియారాలు, చీరలు ఎన్ని పంపిణీ చేసినా ఈసారి ఎన్నికల్లో గెలవడం కష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి రాజా, ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, గోదల రంగారెడ్డి, షఫీఉల్లా, ఫరూక్, నామా ప్రవీణ్, వల్దాసు దేవేందర్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, రఘుపతి పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



నాగారంలో మాట్లాడుతున్న నాయకులు



తిరుమలగిరిలో..

నాగారం : తిరుమలగిరిలో ఈ నెల 29న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రైతు బంధు సమితి మండల కోర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యనాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, గుంటకండ్ల ముకుందారెడ్డి, కన్నెబోయిన మల్లేష్, కేశగాని అంజయ్య, పాదిల రమేష్‌గౌడ్, చిల్లర చంద్రమౌళి, తరాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఈ నెల 29న తిరుమలగిరిలో జరిగే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు. శుక్రవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, సురేందర్, యాదగిరి, కొండయ్య, సురేందర్‌రెడ్డి, మల్లయ్య, నాని, దాని, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాలో దాడులపై నిరసన ర్యాలీ



తిమ్మాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

తుంగతుర్తి : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు పేర్ల నాగయ్య అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణతల్లి చౌరస్తా దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి మాట్లాడారు. పాలస్తీనా సమస్య పరిష్కారం కోసం ఐక్యరాజ్యసమితి వెంటనే చర్చలు జరిపి, శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీఎస్ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజారాం, ఏఐటీయూసీ అధ్యక్షుడు కోట రామస్వామి, సతీష్, పాల్వాయి పున్నయ్య, సోమయ్య, వెంకట్, గోపి, మహేష్ పాల్గొన్నారు.

పాలస్తీనాపై అమానుష దాడిని ఆపాలి

అర్వపల్లి : పాలస్తీనాపై ఇజ్రాయెల్ అమానుష దాడిని వెంటనే ఆపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వక్కవంతుల కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ డిమాండ్ చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడిని నిరసిస్తూ జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాలస్తీనా ప్రజలపై మారణహోమం సృష్టిస్తూ ఇజ్రాయెల్ కిరాతకంగా, అమానుషంగా వ్యవహరిస్తోందని అన్నారు. దీనిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. గాజాలో ఆస్పత్రులు, విద్యాలయాలపై ఇజ్రాయెల్ బాంబులు వేసి వేలాదిమందిని చంపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పోలెబోయిన కిరణ్, పెద్దింటి రంగారెడ్డి, సంపెట కాశయ్య, మధు, సంజీవ్, పెద్దలింగయ్య, బి.లింగయ్య, అవిలయ్య, బయ్యన్న, భరత్, లింగస్వామి, సోమన్న, మల్లయ్య, రమేష్, ఉప్పలయ్య, మల్లేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అవతారంలో దుర్గామాత



తిరుమలగిరిలో పూజల్లో పాల్గొన్న భక్తులు



అర్వపల్లి : కోడూరులో..



నాగారం : మాచిరెడ్డిపల్లిలో..



భానుపురి : అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు



పెన్‌పహాడ్ : దోసపహాడ్‌లో..

అర్వపల్లి : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత సరస్వతీదేవి అవతారంలో దర్శనమిచ్చింది. కోడూరులోని 1వ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన పూజల్లో దేశగాని లింగస్వామి, పోలోజు మోహనాచారి, యాస రమేష్‌రెడ్డి, దేశగాని సతీష్, పోల్దాస్ కనకయ్య, యాదయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత సరస్వతీ దేవిగా శుక్రవారం దర్శనమిచ్చారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలోని మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.

కోటమైసమ్మ ఆలయం వద్ద అన్నదానం

భానుపురి : పట్టణంలోని కోటమైసమ్మ ఆలయం వద్ద కోటమైసమ్మ ఆలయ కమిటీ, కనకదుర్గ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహిళా నాయకురాలు దండు రేణుక, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, ఉత్సవ కమిటీ సభ్యులు నక్క లక్ష్మి, ఇండ్ల కమలాదేవి, ఈర్ల రేణుక, నల్లమేకల కల్యాణి, లావణ్య, కోలా సంధ్యారాణి, అనూష, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్ : మండల పరిధిలోని గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత సరస్వతీ దేవిగా దర్శనమిచ్చింది. గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద అన్నదానం చేశారు.

నాగారం : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పసునూర్, పస్తాల, వర్ధమానుకోట, ఫణిగిరి, మాచిరెడ్డిపల్లి, డి.కొత్తపల్లి, నాగారం, ఈటూరు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల వద్ద భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరవ రోజు కనకదుర్గ మాత సరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటకండ్ల జగదీష్‌రెడ్డి–సునీత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ దొంగరి సుధాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ ప్రారంభించారు. ఉప సర్పంచ్ రాంబాబు, మేకల శ్రీను, దొంగరి మహేందర్, జగన్, రాము, సాగర్, యాదగిరి, సత్యం, వెంకటయ్య, రవి, వెంకటచారి, నాగేష్, కృష్ణయ్య, వేణు, వీరస్వామి, నరేష్ పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం దుర్గామాత సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచింది. కుక్కడం గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద అర్చకుడు ప్రసాద్ శర్మ చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో..



అమ్మవారిని దర్శించుకుంటున్న కమిషనర్

భానుపురి : సంతోషి మాత అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మణపల్లి మురళీధర్, కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాష్, పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, గోపారపు రాజు, మున్సిపల్ అధికారులు ఎస్ఎస్ఆర్ ప్రసాద్, సుమంత్, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మునగాల : మునగాల మండలంలోని మాధవరం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు కాంగ్రెస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ బషీర్, షేక్ బొజ్జా, హుస్సేన్, దస్తగిరి, యాకూబ్ పాషా, గౌస్, చాంద్ పాషా, సైదా(సుతారి) ఉన్నారు. ఈ సందర్భంగా పద్మావతి వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎలక శ్రీలతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకుడు హరిబాబు, ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న జాజుల వీరయ్య

నాగారం : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జాజుల వీరయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, సన్నద్ధతపై చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, కొలిపాక సాయి, కన్నెబోయిన రాజు, ఎలుక కరుణాకర్, కొమ్ము నరేష్, కన్నెబోయిన కొమరయ్య, అనంతుల వెంకటయ్య, కన్నెబోయిన వెంకన్న, ఎలుక శ్రీను, శ్యామ్, ముత్తయ్య, సుందరయ్య, ప్రసాద్, జయరాజు, జాజుల సావిత్ర, అక్కెనపల్లి వెంకన్న, జాజుల సోమయ్య పాల్గొన్నారు.

నీరా సెంటర్లు ఏర్పాటు చేయాలి

చిలుకూరు: గీతకార్మికులకు సమర్థవంతమైన చట్టం తీసుకురావాలని గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గీత పనివారల సంఘం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నీరా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలన్నారు.